
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
EVENING EDITION
www.suryaa.com పేజీలు: 02
4PM




## ఎల్‌కే అద్వానీకి భారతరత్న



భారతీయ జనతా పార్టీ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీకి భారత అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను ప్రదానం చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రకటించారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. బీజేపీ అగ్రనేత LK అద్వానీకి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వనున్నట్లు ప్రకటించిన ప్రధాని మోదీ... దేశానికి అద్వానీ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అద్వానీకి ఫోన్ చేసి, కంగ్రాట్స్ చెప్పినట్లు మోదీ తెలిపారు. అద్వానీ గొప్ప రాజనీతిజ్ఞుడని.. దేశాభివృద్ధిలో అద్వానీ ... చరిత్రాత్మకమైనదని మోదీ కొనియాడారు.ఇవి ఎంతో ...ద్వేగ క్షణాలు అని ప్రధాని మోదీ X లో పోస్ట్ చేశారు. ఎన్నో ...బ్దాల పాటు ఆయన ప్రజాసేవ చేశారని ప్రశంసించారు. ...డూ పారదర్శకంగా ఉండడంతో పాటు అందరినీ కలుపుకుపోతూ పని చేశారని అన్నారు.



## కేజ్రీవాల్ ఇంటికి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు

ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఇంటికి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు వెళ్లారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను బీజేపీ కొనేందుకు ప్రయత్నిస్తోందని కేజ్రీవాల్ చేసిన ఆరోపణల నేపథ్యంలో.. అందుకు ఆధారాలు ఇవ్వాలని సీఎంను పోలీసులు కోరనున్నారు. ఈ మేరకు స్వయంగా సీఎంకు నోటీసులు అందజేసేందుకు కేజ్రీవాల్ అధికారిక నివాసానికి శనివారం ఉదయం చేరుకున్నారు. కాగా, తమ పార్టీ ఎమ్మెల్యేలను బీజేపీ ప్రలోభాలకు గురి చేస్తోందంటూ కేజ్రీవాల్ ఇటీవలే సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఏడుగురు ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.25 కోట్లు చెప్పున ఆఫర్ చేసిందంటూ సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఆరోపణలపై బీజేపీ నేతలు జనవరి 30వ తేదీన ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేల ప్రలోభాల వ్యవహారంలో ఆధారాలు ఇవ్వాలని కోరుతూ కేజ్రీవాల్‌కు నోటీసులు ఇచ్చేందుకు ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసుల బృందం శుక్రవారం రాత్రి సీఎం నివాసానికి వెళ్లింది. సుమారు గంటపాటు వేచి చూసి.. చివరికి నోటీసులు ఇవ్వకుండానే పోలీసులు వెనుదిరిగారు. నోటీసులు తీసుకునేందుకు కేజ్రీవాల్ నిరాకరించారని పోలీసులు తెలిపారు. అయితే, నోటీసులు తీసుకునేందుకు ఆప్ అధినేత సిద్ధంగా ఉన్నా ఇవ్వకుండా వెళ్లిపోయారని సీఎం కార్యాలయ వర్గాలు తెలిపాయి. సీఎంతో పాటు మంత్రి అతిషి ఇంటికి కూడా పోలీసులు వెళ్లారు. మంత్రి అతిషి మాత్రం అందుబాటులో లేరని తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం మరోసారి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ బృందం సీఎం నివాసానికి వెళ్లింది.




## విశాఖలో తహసీల్దార్ దారుణ హత్య

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లా మధురవాడలో ఓ తహసీల్దార్ దారుణ హత్యకు గురయ్యాడు. తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రోజే ఆయన ఇంట్లోనే దుండగులు చంపేశారు. చినగదిలి రూరల్ తహసీల్దార్‌గా ఉన్న సనపల రమణయ్య ఎన్నికల నేపథ్యంలో ఇటీవల విజయనగరం జిల్లాలోని బంటుపల్లికి బదిలీ అయ్యారు. శుక్రవారం బాధ్యతలు చేపట్టిన ఆయన కొమ్మాదిలోని తన ఇంటికి చేరుకున్నారు. రాత్రి 10.15 గంటల సమయంలో ఫోన్ రావడంతో కిందకు వచ్చి అపార్ట్‌మెంట్ గేట్ వద్ద ఓ వ్యక్తిని కలిసినట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో నమోదైంది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో దుండగుడు తనతో తెచ్చుకున్న ఇనుప రాడ్‌తో రమణయ్య తలపై దాడిచేసి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. గమనించిన స్థానికులు వెంటనే దవాఖానకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 3 గంటలకు ఆయన మృతి చెందారు. రమణయ్య సొంతూరు శ్రీకాకుళం జిల్లా మండలం దిమ్మిలాడ. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రమణయ్య విధుల్లో చేరి పదేండ్లు అవుతున్నది. డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్, కలెక్టరేట్‌లో ఏవోగా పనిచేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు. తహసీల్దార్ హత్యతో రెవెన్యూ యంత్రాంగం ఉలిక్కిపడింది.



## కరోనా బారిన మాజీ సీఎం... స్వైన్ ఫ్లూ కూడా నిర్ధారణ!

రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ కరోనా బారినపడ్డారు. ఆయనకు స్వైన్ ఫ్లూ కూడా సోకినట్లు మెడికల్ రిపోర్టులో వెల్లడయ్యింది. గెహ్లాట్ ఈ విషయాన్ని స్వయంగా సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ 'ఎక్స్'లో తన ఆరోగ్యం గురించి అశోక్ గెహ్లాట్ తెలియజేస్తూ 'గత కొన్ని రోజులుగా జ్వరం వస్తున్న కారణంగా, వైద్యుల సలహా మేరకు మెడికల్ టెస్టులు చేయించాను. కోవిడ్, స్వైన్ ఫ్లూ వచ్చినట్లు నిర్ధారణ అయ్యింది. అందుకే వచ్చే ఏడు రోజుల పాటు నేను ఎవరినీ కలవలేను. మారుతున్న ఈ సీజన్‌లో అందరూ ఆరోగ్యం విషయంలో తగిన శ్రద్ధ వహించాలి. ప్రస్తుతం వాతావరణం మారుతోంది.

## ఓటీటీలోకి వచ్చేసిన సైంధవ్

విక్టరీ వెంకటేష్ హీరోగా శ్రద్ధ శ్రీనాథ్ హీరోయిన్ గా యువ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ యాక్షన్ ఎమోషనల్ ఎంటర్టైనర్ మూవీ సైంధవ్. ఈ మూవీకి సంతోష్ నారాయణన్ సంగీతం అందించగా నిహారిక ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై వెంకట్ బోయినపల్లి గ్రాండ్ లెవెల్లో నిర్మించారు. ఇటీవల సంక్రాంతి పండుగ కానుకగా ఆడియన్స్ ముందుకి వచ్చిన ఈ మూవీ యావరేజ్ విజయం అందుకుంది. మ్యాటర్ ఏమిటంటే, నేడు ఈమూవీ ప్రముఖ ఒటిటి మాధ్యమం అమెజాన్ ప్రైమ్ ద్వారా ఓటిటి ఆడియన్స్ ముందుకి వచ్చింది. ప్రస్తుతం ఈమూవీ తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో అందుబాటులో ఉంది. ఈ మూవీలో విక్టరీ వెంకటేష్ స్టన్నింగ్ పెరఫార్మన్స్ తో పాటు శైలేష్ కొలను టేకింగ్, సాంగ్స్ ఆడియన్స్ అందరినీ ఎంతో ఆకట్టుకున్నాయి. మరి ఈ మూవీ ఓటిటి ఆడియన్స్ ని ఎంతమేర ఆకట్టుకుంటుందో చూడాలి.






## గ్యాస్ పథకం ప్రారంభానికి ప్రియాంకను పిలిస్తే

# నల్ల బెలూన్లు ఎగరేస్తాం

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

రేవంత్‌రెడ్డిని ప్రజలు యూటర్న్ సీఎం అని అనుకుంటున్నారని, సీఎంగా ప్రజలను రోజు కలుస్తానని చెప్పి ఆయన ఒక్కరోజే ప్రజలను కలిశారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ప్రజాదర్బార్ అన్నారు.. అక్కడికి వెళ్లడం లేదని, కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికైనా తప్పులు తెలుసుకోవాలన్నారు. అమరవీరులకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ.. రూ. 500 గ్యాస్ పథకం ప్రారంభ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని పిలుస్తామని అంటున్నారని, ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని ఏ హోదాలో పిలుస్తారని ప్రశ్నించారు. కనీసం సర్పంచ్‌గానైనా గెలిచారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక గాంధీని పిలిస్తే నల్ల బెలూన్లతో నిరసన తెలుపుతామని కవిత స్పష్టం చేశారు. కుటుంబ పాలన అని కేసీఆర్‌పై ఏడ్చిన కాంగ్రెస్ 22 కుటుంబాలకు టికెట్ ఇచ్చిందని కవిత ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నోటా ఇప్పటి వరకు జై తెలంగాణ అన్న మాట రాలేదని, అమరులకు కనీసం నివాళులు కూడా అర్పించలేదన్నారు. అమర జ్యోతి వద్దకు వెళ్లే తీరిక కూడా లేదని విమర్శించారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో పెడతారా లేదా? అని ప్రశ్నించారు. బీసీ జనగణన చేయకుండా బీసీలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారన్నారు. ఇప్పటి వరకు మీరు చేసిన నియామకాల్లో ఎస్సీ, బీసీల వాట ఎంత అని నిలదీశారు. అందరినీ పిలిచినట్లే కంచ ఐలయ్యను తమ రౌండ్ టేబుల్ సమావేశానికి పిలిచామని కవిత అన్నారు. సీఎం దగ్గర మార్కులు కొట్టేయడానికి కంచ ఐలయ్య అలా మాట్లాడారని అన్నారు. అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా చేస్తామని కవిత స్పష్టం చేశారు.

## డబుల్ సెంచరీతో చెలరేగిన యశస్వీ జైశ్వాల్

### తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా ఆలౌట్

వైజాగ్ టెస్టులో టీమిండియా తొలి సెషన్‌లోనే ఆలౌటైంది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (209: 290 బంతుల్లో 19 ఫోర్లు, 7 సిక్సర్లు) డబుల్ సెంచరీతో చెలరేగినప్పటికీ టెయిలెండర్లు చేతులెత్తేయడంతో 396 పరుగులకు 10 వికెట్లు కోల్పోయింది. ఓవర్ నైట్ స్కోర్ 179తో రెండో రోజు క్రీజులోకి వచ్చిన ఈ యంగ్‌స్టర్ కెరీర్‌తో తొలి ద్విశతకం సాధించాడు.ఆ కాసేటికే అండర్సన్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు. అప్పటికీ భారత్ స్కోర్ 383. ఆ తర్వాత బషీర్, రెహాన్ అహ్మద్ దెబ్బతో మరో 16 పరుగులకే రోహిత్ సేన కుప్పకూలింది. ఇంగ్లండ్ బౌలర్లలో అండర్సన్, బషీర్, రెహాన్ అహ్మద్‌లు తలా మూడేసి వికెట్లు తీశారు. తొలి సెషన్‌లో అండర్సన్ అశ్విన్(20) ను ఔట్ చేసి తొలి వికెట్ అందించాడు. ఆ తర్వాత దూకుడు పెంచిన యశస్వీ 191 పరుగుల వద్ద షోయబ్ బషీర్ బౌలింగ్‌లో వరుసగా సిక్సర్, బౌండరీ కొట్టి డబుల్ సెంచరీ సాధించాడు. మరో ఎండ్‌లో కుల్దీప్ యాదవ్(6 నాటౌట్) చక్కని సహకారం అందించాడు. అయితే.. అండర్సన్ ఊరించే బంతితో యశస్వీని బుట్టలో వేసుకున్నాడు. ఆ తర్వాత భారత ఇన్నింగ్స్ ముగిసేందుకు ఎంతో సమయం పట్టలేదు.




## కలవర పెడుతున్న క్యాన్సర్ కేసులు

భారతదేశంలో క్యాన్సర్ కేసులు కలవరపెడుతున్నాయి. 2022లో దేశవ్యాప్తంగా 14 లక్షలకు పైగా కొత్త కేసులు వచ్చాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు వెల్లడించాయి. ఈ వ్యాధి కారణంగా ఒకే ఏడాది 9 లక్షల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పెదవి-నోరు, ఊపిరితిత్తులు మరియు అన్నవాహిక క్యాన్సర్లు దేశంలోని పురుషులలో ఎక్కువగా నమోదవుతున్నాయి. మహిళల విషయంలో, రొమ్ము, గర్భాశయ మరియు అండాశయ క్యాన్సర్లు ఎక్కువగా నివేదించబడుతున్నాయని WHO తెలిపింది.




## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్.. రాజయ్య గుడ్‌బై

### త్వరలో కాంగ్రెస్ పార్టీలోకి..



లోక్‌సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో ఢీలా పడిన గులాబీ పార్టీకి.. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య గుడ్‌బై చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి రాజయ్య శనివారం రాజీనామా చేశారు. అయితే వరంగల్ పార్లమెంట్ సీటు ఆశించిన రాజయ్యకు.. పార్టీ అధిష్ఠానం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. త్వరలోనే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. కాగా జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన తాటికొండ రాజయ్యకు.. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ నిరాకరించింది. రాజయ్యకు ఎంపీ అవకాశం ఇస్తామని హామీ ఇచ్చి.. మాజీ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఫాం అందించింది. ఈ ఎన్నికల్లో కడియం శ్రీహరి విజయం కూడా సాధించారు. ప్రస్తుతం బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. ఎంపీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించింది. అయితే ముందుగా మాటిచ్చిన పార్లమెంట్ స్థానంపై బీఆర్ఎస్ అధిష్టానం నుంచి ఎలాంటి భరోసా రాకపోవడంతో రాజయ్య అసంతృప్తికి లోనైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయన పార్టీని వీడాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. వచ్చే రోజుల్లో కాంగ్రెస్‌లో చేరి ఎంపీగా పోటీ చేసే ఛాన్స్ ఉంది. ఇక తెలంగాణ ఏర్పడిన తర్వాత వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని చూసింది. కానీ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్‌కు ఊహించని షాక్ ఇవ్వడంతో కేవలం ప్రతిపక్షానికి పరిమితమైంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అయినా అత్యధిక సీట్లు గెలుచుకోవాలని యత్నిస్తోంది. ఇందుకు తగ్గట్లే అధికార కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పిస్తూ ఓటర్లను తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ సమయంలో మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య పార్టీని వీడటం.. ఆ పార్టీకి షాక్‌గానే చెప్పవచ్చు.




## నేను ఇంకా బతికే ఉన్నా: పూనమ్ పాండే

బాలీవుడ్ నటి, మోడల్ పూనమ్ పాండే మృతి చెందినట్లు శుక్రవారం వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. కొంతకాలంగా సర్వైకల్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆమె శుక్రవారం తెల్లవారుజామున ప్రాణాలు కోల్పోయినట్లు ఆమె మేనేజర్ మీడియాకు వెల్లడించారు. అయితే, ఆమె బతికే ఉందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. నటి టీమ్ అబద్ధం చెప్పిందంటూ అభిప్రాయాలు వ్యక్తమవుతున్న వేళ.. నటి ఇన్‌స్టాగ్రామ్ నుంచి షాకింగ్ మెసేజ్ వచ్చింది. 'నేను చనిపోలేదు.. ఇంకా బతికే ఉన్నాను' అంటూ పూనమ్ ఓ వీడియో షేర్ చేసింది. తాను ఎందుకు ఇలా చేయాల్సి వచ్చిందో ఆ వీడియోలో వివరించింది.'మీ అందరితో ముఖ్యమైన విషయాన్ని పంచుకోవాలని నేను భావిస్తున్నాను. అందరూ అనుకున్నట్లు గర్భాశయ క్యాన్సర్ కారణంగా నేను చనిపోలేదు. ఇంకా బతికే ఉన్నాను' అంటూ చెప్పుకొచ్చింది. కానీ, దురదృష్టవశాత్తూ.. ఈ క్యాన్సర్ వేలాది మంది మహిళల ప్రాణాలను బలిగొందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ వ్యాధిని ఎలా ఎదుర్కోవాలనే దానిపై అవగాహన లేకపోవడం వల్లే చాలా మంది మహిళలు సర్వైకల్ క్యాన్సర్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పుకొచ్చింది. ఇతర క్యాన్సర్‌ల మాదిరిగా కాకుండా, గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చని వివరించింది. ఈ వ్యాధితో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ఉండే మార్గాలు ఉన్నాయని పేర్కొంది. హెచ్‌పీవీ వ్యాక్సిన్, వ్యాధిని ముందుగా గుర్తించడం ద్వారా ఈ క్యాన్సర్ నుంచి త్వరగా బయటపడొచ్చని తెలిపింది. కాన్సర్‌పై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతోనే తాను ఇలా చేయాల్సి వచ్చిందని వివరించింది. దీనిపై అందరికీ అవగాహన కల్పిద్దామని పిలుపునిచ్చింది. ప్రస్తుతం పూనమ్ పోస్ట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



## వనస్థలిపురంలో రోడ్డు ప్రమాదం.. ఇద్దరి మృతి

వనస్థలిపురంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సుష్మా థియేటర్ సమీపంలోని సిగ్నల్ వద్ద వేగంగా వస్తున్న టిప్పర్ బైక్ ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు యవకులు అక్కడిక్కడే మృతి చెందారు. మృతులను కూకట్ పల్లికి చెందిన సతీశ్, వీరబాబుగా గుర్తించారు. వీరు ఇటుక లోడ్ ను ఖాళీ చేయటానికి వనస్థలిపురానికి వెళ్లినట్లు సమాచారం. స్థానికుల నుంచి విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.



## క్యాన్సర్‌ని జయించిన సినీ తారలు వీళ్లే.!

ప్రముఖ సినీనటీ పూనమ్ పాండే క్యాన్సర్ తో బాధపడుతూ మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే.! ఇప్పటికే చాలా మంది సినీ తరాలు క్యాన్సర్ బారినపడి కోలుకున్నారు. క్యాన్సర్ మహమ్మారిని జయించిన వారిలో 'బొంబయి' ముద్దుగుమ్మ మనీషా కొయిరాలా, సోనాలి బింద్రే, సొనాలి, మమతా మోహన్ దాస్, హంసానందిని, గౌతమి ఉన్నారు. వీరంతా చికిత్స తీసుకుని క్యాన్సర్ మహమ్మారి నుండి కోలుకున్నారు.



## జనసేనలోకి YCP ఎమ్మెల్యే..?

ఎన్టీఆర్ జిల్లా మైలవరం వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ జనసేనలో చేరుతున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి ఆయన ఏర్పాట్లు కూడా పూర్తి చేసుకున్నట్లు తెలుస్తోంది. తనకు రాజకీయ భవిష్యత్ జనసేనలోకి వెళ్తేనే ఉంటుందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఏదేమైనా మైలవరం నియోజకవర్గం నుంచే జనసేన తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేయాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. కాగా. వసంత YCPకి త్వరలోనే రాజీనామా చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## చిట్టి పాప అద్భుతం



అయిదు నెలల చిట్టి పాప తన జ్ఞాపక శక్తితో అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. పాపకు వివిధ రకాల మొక్కలు చూపిస్తూ వాటి సాధారణ పేర్లతో పాటు శాస్త్రీయ నామాలను తల్లి దండ్రులు చెప్పడం మొదలుపెట్టారు. కొన్ని రోజులకు పాప పేరు చెప్పినా వెంటనే ఫ్లాష్‌కార్డ్ ఆల్బమ్‌లో వాటిని ఇట్టే గుర్తిస్తోంది. ఇది తెలుసుకున్న హైదరాబాద్‌కు చెందిన 'నోబెల్ వరల్డ్ రికార్డ్ సంస్థ' పాప ప్రతిభను గుర్తించి ప్రశంసాపత్రంతో పాటు బంగారు పతకాన్ని అందజేసింది.



## 12 ఏళ్ల పాటు భార్యను గదిలో బంధించిన భర[redacted]

వివాహబంధం కొందరు ఆడవాళ్లకు శాపంగా మారుతోంది. జీవితంపై ఎన్నో ఆశలతో భర్త వెంట వెళ్లిన మహిళ 12 ఏళ్లుగా నాలుగు గోడలకే పరిమితమైంది. ఆమెను బాహ్య ప్రపంచానికి దూరం చేసిన మృగాడు పాశవికంగా ప్రవర్తించాడు. కర్ణాటకలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మైసూర్‌కు చెందిన ఓ వ్యక్తి కొన్నేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. అతడికది మూడో వివాహం. వీరికి ఇద్దరు పిల్లలు. పెళ్లి జరిగినప్పటి నుంచి ఆమెను ఎవరితో కలవనీకుండా.. ఇంట్లో ఉంచి తాళం వేసుకుని బయటకు వెళ్లేవాడు. అంతటితో ఊరుకోకుండా చిత్రహింసలకు గురి చేసేవాడు. ఆ దారుణాన్ని ఎవరూ ప్రశ్నించలేకపోవడంతో 12 ఏళ్ల పాటు నాలుగు గోడల మధ్యే జీవించింది. ఈ విషయం గురించి తెలుసుకున్న పోలీసులు బాధితురాలిని రక్షించారు.



# చిరువ్యాపారులే లక్ష్యంగా ఆటో కమ్ స్కూటర్

మన దేశంలో చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్న ట్రెండ్స్ లో ఎలక్ట్రిక్ వాహన శ్రేణి ప్రథమ స్థానంలో ఉంది. దీంతో మార్కెట్లో ఈ వాహనాల తయారీదారుల మధ్య విపరీతమైన పోటీ వాతావరణం నెలకొంది. దీంతో కంపెనీ తమ మేధస్సుకు పదును పెడుతున్నాయి. అత్యాధునిక సాంకేతికతను వినియోగించి వాహనాల్లో కొత్త ఫీచర్లను పరిచయం చేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రముఖ బైక్ ల తయారీదారు హీరోమోటోకార్ప్ ఓ అద్భుతాన్ని ఆవిష్కరించింది. ఒకటే వాహనాన్ని టూ వీలర్ గానూ అదే విధంగా త్రీ వీలర్ గానూ వినియోగించుకునేలా సంచలనాత్మక ఉత్పత్తిని లాంచ్ చేసింది. హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ ల్లో చూసినట్లుగా అప్పటికప్పుడు కారుగా ఉన్న వాహనం బైక్ మారిపోయే విధంగా ఈ కొత్త వాహనం కూడా మనకు కావాల్సినప్పుడు ఆటోలా వినియోగించుకోవచ్చు. అలాగే దానినే డిస్ కనెక్ట్ చేసి స్కూటర్ లానూ వాడుకోవచ్చు. దీనికి హీరో మోటోకార్ప్ సర్జ్ ఎస్32 ఎలక్ట్రిక్ స్కూటర్ అని పేరు పెట్టింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

**వెరైటీ వాహనం ఇలా..**

హీరో మోటోకార్ప్ కంపెనీ ఈ వెరైటీ వాహనాన్ని పరిచయం చేసింది. దీని పేరు హీరో సర్జ్ ఎస్32 ఎలక్ట్రిక్ స్కూటర్. దీనిని మీకు అర్థమయ్యేలా చెప్పాలంటే.. ఆటోను స్కూటర్ గానూ మార్చుకొని వినియోగించుకోవచ్చు. దీనికి సంబంధించిన వీడియోను సైతం కంపెనీ విడుదల చేసింది. జైపూర్లో జరిగిన హీరో వరల్డ్ 2024లో ఈ ఎలక్ట్రిక్ వాహనాన్ని పరిచయం చేసింది. దీనికి మల్టీ పర్పస్ త్రీ వీలర్ కాన్సెప్ట్ గా తీసుకొచ్చింది. ఇది ఆటోగా ఉన్నా.. కొన్ని నిమిషాల్లోనే స్కూటర్ గా మారిపోతుంది. అదే సమయంలో స్కూటర్ ను కూడా బాడీని అటాచ్ చేసేస్తే ఆటోగా మారిపోతుంది.

**మూడు నిమిషాల్లోనే..**

హీరో కంపెనీ చెబుతున్న దాని ప్రకారం మూడు చక్రాలుగా ఈ వాహనం.. రెండు చక్రాల వాహనంగా మార్చడానికి కేవలం మూడు నిమిషాల సమయం మాత్రమే తీసుకుంటుందని చెబుతోంది. దీనిని నాలుగు వేరియంట్లలో దీనిని విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఎస్32 పీవీ, ఎస్32ఎల్డీ, ఎస్32 హెచ్డీ, ఎస్32ఎఫ్టీ అనే వేరియంట్లు ఉన్నా ఈ ఏడాది ఎస్32 ఎల్డీని మాత్రమే హీరో ప్రదర్శించింది. స్కూటర్ గా కాస్త ఆటోగా మారిన తర్వాత సీట్లో ఇద్దరు కూర్చొనే అవకాశం ఉంటుంది.

**పవర్ ట్రైన్ ఇది..**

వ్యక్తిగత అవసరాలతో పాటు వాణిజ్య అవసరాలను కూడా ఒకే వాహనంలో తీర్చే విధంగా ఈ వాహనాన్ని హీరో పరిచయం చేసింది. ముఖ్యంగా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారిని టార్గెట్ చేసుకొనే హీరో కంపనీ దీనిని లాంచ్ చేసింది. అయితే పవర్ ట్రైన్ స్కూటర్ కు వేరుగా, ఆటోకు వేరుగా ఇచ్చారు. మూడు చక్రాలుగా కనెక్ట్ చేసినప్పుడు దీనికి 11కేడబ్ల్యూ హెచ్ బ్యాటరీ కనెక్ట్ అవుతుంది. గరిష్ట వేగం గంటకు 45కిలోమీటర్లు ఉంటుంది. ఇక స్కూటర్ గా మార్చినప్పుడు దానిలోని రెండో బ్యాటరీని వినియోగించుకుంటుంది. ఇది సామర్థ్యం 3.5కేడబ్ల్యూ హెచ్ ఉంటుంది. దీని గరిష్ట వేగం గంటకు 60 కిలోమీటర్లు ఉంటుంది. దీనికి సంబంధించిన ధర, లభ్యత వంటివి కంపెనీ ఇంకా వెల్లడికాలేదు. దీనిని త్వరలోనే మార్కెట్లోకి లాంచ్ చేసే అవకాశం ఉంటుంది.



## భూ వివాదం.. పోలీస్ స్టేషన్‌లోనే శివసేన నాయకుడిపై బీజేపీ ఎమ్మెల్యే కాల్పులు

మహారాష్ట్రలో అధికార కూటమి నాయకుల మధ్య భూ పంచాయితి కాల్పులకు దారితీసింది. సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన శివసేన నేతపై బీజేపీ ఎమ్మెల్యే కాల్పులు జరిపారు. దీంతో షిండే వర్గం నేత తీవ్రంగా గాయపడి దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఓ స్థలానికి సంబంధించి కళ్యాణ్ ఈస్ట్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే గణ్‌పత్ గైక్వాడ్, శివసేన నేత మహేశ్ గైక్వాడ్ మధ్య వివాదం నడుస్తున్నది. దీంతో తమ మద్దతుదారులతో కలిసి ఇద్దరు నేతలు ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఆగ్రహానికి లోనైన ఎమ్మెల్యే గణ్‌పత్ గైక్వాడ్.. మహేశ్‌పై నాలుగు రౌండ్ల కాల్పులు జరిపారు. ఆయనతోపాటు మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు వారిని థానేలోని ఓ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం మహేశ్ పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. శివసేన మద్దతుదారులు ఆసుపత్రి వద్దకు భారీ సంఖ్యలో చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. కాగా, కాల్పులకు పాల్పడిన ఎమ్మెల్యే గణ్‌పత్‌ను అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్నారు. అతనివద్ద తుపాకీ స్వాధీనం చేసుకున్నారు. బీజేపీ ఎమ్మెల్యే పోలీస్ స్టేషన్‌లో కాల్పులకు పాల్పడ్డారని డీసీపీ సుధాకర్ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ప్రతీకార దాడులపై బైడెన్ స్పందన




ఇటీవల జోర్డాన్‌లో అమెరికా సైనిక క్యాంప్‌పై జరిగిన డ్రోన్ దాడికి అగ్రరాజ్యం ప్రతీకార దాడులు ప్రారంభించింది. ఇరాక్, సిరియాలోని ఇరాన్ మద్దతు గల మిలిటెంట్లు, ఇరాన్ రివల్యూషనరీ గార్డుల స్థావరాలను లక్ష్యంగా చేసుకుని యుద్ధ విమానాలతో విరుచుకుపడింది. ఈ దాడులపై తాజాగా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. తాము ఘర్షణలను కోరుకోవడం లేదని, కానీ అమెరికన్లకు హాని కలిగిస్తే మాత్రం ప్రతిచర్య ఇలాగే ఉంటుందని స్పష్టం చేశారు.



## ఇరాన్, సిరియాలో అమెరికా ప్రతీకార దాడులు.. 18 మంది మిలిటెంట్లు హతం

ఇటీవల జోర్డాన్‌లో తమ క్యాంప్‌పై దాడి చేసిన ఘటనకు ప్రతిగా అమెరికా దాడులు మొదలు పెట్టింది. ఇరాక్, సిరియాలోని ఇరాన్ రెవల్యూషనరీ గార్డుల మద్దతు కలిగిన 85కుపైగా మిలీషియా స్థావరాలే లక్ష్యంగా అమెరికా యుద్ధవిమానాలు దాడులు చేశాయి. దీంతో సిరియాలో 18 మంది మిలిటెంట్లు మృతి చెందారు. మిలిటెంట్లకు చెందిన కమాండ్ కంట్రోల్ ప్రధాన కేంద్రంతోపాటు ఇంటెలిజెన్స్ కేంద్రాలు, రాకెట్లు, క్షిపణులు, డ్రోన్లు, ఆయుధ సామాగ్రి నిల్వల గోడౌన్లు, లాజిస్టిక్స్ సౌకర్యాలపై దాడులు చేసినట్లు అధికారులు వెల్లడించారు. జోర్డాన్‌లోని అమెరికా సైనిక క్యాంప్‌పై ఇటీవల డ్రోన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఇందులో ముగ్గురు అమెరికా సైనికులు మృతిచెందగా, సుమారు 40 మంది గాయపడ్డారు. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఈ దాడులు జరిగినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. అమెరికన్లకు ఎవరైనా హాని కలిగిస్తే, తాము తగిన సమాధానం ఇస్తామని ఈ దాడుల తరువాత అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత ఆదివారం జోర్డాన్‌లో ఇరాన్ మద్దతుగల ఉగ్రవాద గ్రూపులు జరిపిన డ్రోన్ దాడిలో ముగ్గురు అమెరికా సైనికులు మరణించారని ఆయన చెప్పారు.



## హీటెక్కిస్తున్న ప్రగ్యా జైస్వాల్

[redacted]
యాత్ర, ఓం నమో వేంటటేశాయ, అఖండ వంటి చిత్రాల్లో నటించిన ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. దీంతో ఈ బ్యూటీ సోషల్ మీడియాలో అందాల అర బోతకు తెరదీసింది. తాజాగా ప్రగ్యా షేర్ చేసిన పిక్స్ నెట్టింట హీట్ పుట్టిస్తున్నాయి.ఆ తర్వాత ఈ బ్యూటీ నటించిన నక్షత్రం, ఆచారి అమెరికా యాత్ర, ఓం నమో వేంటటేశాయ చిత్రాలు ఆశించిన స్థాయిలో ఆడక పోవడంతో ఈ అమ్మడుకు అవకాశాలు కరువయ్యాయి. ఆ తర్వాత బాలయ్య అఖండలో నటించినప్పటికీ ఈ భామ ఫేట్ మాత్రం మారలేదు. అవకాశాలు తగ్గడంతో ఈ బ్యూటీ గ్రామర్ షో కు తెరదీసింది. సోషల్ మీడియాలో హాట్ హాట్ ఫోటోలు పోస్ట్ చేస్తూ కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది.